# యస్.టి.యు

# రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆం.ప్ర.

STU

H.No: 3-2-798,S.T.U. Bhavan, Kachiguda, Hyderabad-500 027


## 2008 డియస్సీ అప్రెంటీస్ టీచర్లకు రెగ్యులర్ స్కేలు మరియు అంగీకరించిన డిమాండ్లపై ఉత్తర్వులు విడుదలకు జనవరి 6న జిల్లా/రెవెన్యూ డివిజన్ కేంద్రాలల్లో ధర్నాలు జయప్రదం చేయండి

**ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులారా !**

" జాతియొక్క భవిష్యత్తు తరగతి గదిలోనే రూపొందించబడుతుందని " కొఠారి ఏనాడో చెప్పారు. ఆ తరగతి గదిలో బోధన చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది. ఉపాధ్యాయుల నియామకాలల్లో అప్రెంటీస్ వద్దని, రెగ్యులర్ స్కేలు ఒసంగాలని 9వ పి.ఆర్.సి. సిఫారసు చేసినప్పటికీ ఉత్తర్వులు విడుదలలో జాప్యం జరుగుచున్నది. రెగ్యులర్ ఖాళీ పోస్టుల్లో నియమింపబడిన 50వేల మంది 2008 డియస్సీ ఉపాధ్యాయులలో వెట్టి చాకిరి చేయిస్తున్నది. 3-11-2008న ప్రభుత్వం అంగీకరించిన అన్‌ఎయిడెడ్ సర్వీసు ఇంక్రిమెంట్ల రక్షణ, 330 జి.ఓ. ద్వారా పొందిన పండిట్ల ఇంక్రిమెంట్లకు రక్షణ, మున్సిపల్, ఎయిడెడ్ వారికి మెడికల్ రీయింబర్స్‌మెంట్ వర్తింపు, 1990 తరువాత నియమింపబడిన స్పెషల్ టీచర్లకు 119 జి.ఓ.లో వర్తింపు, స్పెషల్ విద్యాలంటీర్ల సర్వీసు అప్రెంటీస్‌గా పరిగణింపుపై రెండేళ్ళయినా ఉత్తర్వులు విడుదల కాలేదు. రాష్ట్రంలోని ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న పండిట్లు, పిఇటీలు తదితర పోస్టులు స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయడం, 29-9-2010న జరిగిన సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో యస్.టి.యు. డిమాండ్ ( వరుస నెం. 47) మేరకు అర్హులైన స్కూల్ అసిస్టెంట్లు 40% కోటాలో జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతిపై వెళ్ళడానికి అవకాశం కల్పించాలి. నోషనల్ ఇంక్రిమెంట్ల జి.ఓ.నం. 2 అన్ని యాజమాన్యములలో పనిచేయు ఉపాధ్యాయులకు వర్తింపజేయడంలో వివక్ష, పర్యవేక్షణాధికారుల పోస్టుల భర్తీలోను తీవ్ర జాప్యం వలన విద్యారంగంపై ప్రభావం పడుచున్నది.

కావున **న్యాయమైన డిమాండ్ల సాధనకై తేది: 6-1-2011 (గురువారం) రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మరియు రెవెన్యూ డివిజన్ కేంద్రాలల్లో ఆర్‌డిఓ/సబ్ కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టాలని 19-12-2010న జరిగిన యస్.టి.యు.ఎ.పి. రాష్ట్ర కార్యవర్గం తీర్మానించింది.** కావున ధర్నా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుచున్నాము.

### ప్రధాన డిమాండ్లు

1. 9వ పి.ఆర్.సి. సిఫారసు మేరకు అప్రెంటీస్ వ్యవస్థను రద్దు పరచి రెగ్యులర్ స్కేల్ ఒసంగుట - 2008 డియస్సీలో నియమించిన ఉపాధ్యాయులకు రెగ్యులర్ టైం స్కేలు వర్తింపచేయాలి.
2. తేది: 3-11-2008 రోజున ప్రభుత్వము అంగీకరించిన ఎయిడెడ్/ పండిట్ల మరియు మున్సిపల్ తదితర సమస్యలపై ఉత్తర్వులు విడుదల చేయాలి.
3. రాష్ట్రంలోని అన్ని మేనేజ్‌మెంట్ల ఉన్నత పాఠశాలల్లోని పండిట్లు/పి.ఇ.టి.లు తదితర పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయాలి.
4. 9వ పి.ఆర్.సి.లో నష్టపోయిన సీనియర్ ఉపాధ్యాయుల వేతనము సవరించాలి.
5. రాష్ట్రంలోని మున్సిపల్, ఎయిడెడ్ మరియు ట్రైబల్ అప్రెంటీస్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్ల జి.ఓ. నం. 2 ను వర్తింపజేయాలి.
6. అన్‌ట్రైన్డ్ ఎస్సీ, ఎస్టీ, బిసి టీచర్లకు మరియు రూ. 398/-తో నియమించిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి.
7. తేది: 29-9-2010న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి అధ్యక్షతన జరిగిన సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో యస్.టి.యు ప్రతిపాదించిన డిమాండ్ మేరకు అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు 40% జూనియర్ లెక్చరర్ల పదోన్నత అవకాశం కల్పించాలి.
8. రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న 16 డి.ఇ.ఓ. పోస్టులు, 95 డిప్యూటీ ఇ.ఓ. పోస్టులు, 750 యం.ఇ.ఓ. పోస్టులు మరియు డైట్ లెక్చరర్ల పోస్టుల అడహక్ రూల్స్ రూపొందించి పదోన్నతులతో భర్తీ చేయాలి.
9. మున్సిపల్, ట్రైబల్ టీచర్లకు సర్వీసు రూల్స్ వెంటనే విడుదల చేయాలి.
10. విద్యాహక్కు చట్టంలోని ఆమోదయోగ్యమైన ప్రతిపాదనల అమలుకు కార్యాచరణ రూపొందించి కావలసిన నిధులను వెంటనే మంజూరు చేయాలి.

ఉధ్యమాభివందనములతో...

సంఘ సేవలో...

**( కత్తి నరసింహారెడ్డి )**
అధ్యక్షులు

**(ఏ.లక్ష్మణ్)**
ప్రధాన కార్యదర్శి